నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 6 జనవరి 2026


### జిహెచ్ఎంసి విభాగాల పనితీరుపై అధికారులకు

# పూర్తి అవగాహన ఉండాలి




## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ విభాగాల పనితీరు, వాటి బాధ్యతలపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సూచించారు. ఇటీవల జీహెచ్ఎంసీని 6 జోన్ల నుంచి 12 జోన్లకు, 30 సర్కిళ్ల నుంచి 60 సర్కిళ్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో, నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో జీహెచ్ఎంసీ విభాగాల పనితీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్త్ అండ్ సానిటేషన్, రెవెన్యూ అండ్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్ అండ్ సపోర్ట్, అర్బన్ సర్వీసెస్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలకు చెందిన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ఆయా విభాగాల విధులు, బాధ్యతలు, పనితీరు అంశాలను అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు అడిగిన సందేహాలకు సంబంధిత విభాగాధికారులు సమాధానాలు ఇచ్చారు. అనంతరం కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ...విభాగాల పనితీరు పై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు నూతన అధికారులు తమ బాధ్యతలను స్పష్టతతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మిగతా 3లో

### ఎనిమిది కాలనీలను గౌతంనగర్ డివిజన్‌లో పునరుద్ధరణకు కృషి చేసినందుకు..

#### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పునర్విభజ నలో భాగంగా గౌతంనగర్ 141 డివిజన్ లోని 8 కాలనీ లను అదే డివిజన్ లో పునరుద్ధరణకు కృషి చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆయా కాలనీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో 8 కాలనీలకు చెందిన అధ్యక్ష, కార్య దర్శులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన నివాసం లో కలిసి కృతజ్ఞతలు తెలి పారు. అనంతరం కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడు తూ గౌతంనగర్ లోని 8 కాలనీలను కొత్తగా ఏర్పడిన మిర్జాలగూడ డివిజన్ లో కలవడం వల్ల ఇబ్బందులు ఎదురవు తాయని ఉత్తమ్ నగర్, దయానంద్ నగర్, గౌతంనగర్, మల్లికార్జున్ నగర్, హనుమాన్ పేట్, జ్యోతినగర్ కాలనీవాసులు అందరం తమ సమస్యలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు. దీనికి సానుకూలం గా స్పందించిన ఎమ్మెల్యే మిర్జాల్‌గూడ డివిజన్లో కలిసిన 8 కాలనీలను తిరిగి గౌతంనగర్ డివిజన్లో కలిపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయ నకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రజలు అందజేసిన అర్జీలను సత్వరమే స్పందించి పరిష్కరించాలి : కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఆర్జీలను అందజేసిన వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మిగతా 3లో




### ఓల్డ్ మల్లాపూర్‌లో రూ.22 లక్షల డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ఉప్పల్, జనవరి 05 (సూర్య మేజర్ న్యూస్ ప్రతినిధి): ఓల్డ్ మల్లాపూర్ పరిధిలోని బీసీ ఏరియా మరియు మైనారిటీ బస్తీలో రూ.22 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ లైన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓల్డ్ మల్లాపూర్‌లోని పలు బస్తీలను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ప్రజల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న ఆయన, బస్తీవాసుల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్‌తో పాటు స్థానిక నాయకులు, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్వీ శివకుమార్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, కటర్ల భాస్కర్, తండా వాసుగౌడ్, నెలట్ల శ్రీనివాస్ గౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణయాదవ్, ఉమారాణి, పావని, గణేష్, గడ్డం కృష్ణ, రాపోలు శ్రీనివాస్, రాజేష్ గౌడ్, నరహరి గౌడ్, శ్రీశైలం, రఘు, అశు, సాబేర్ అలీ, లక్ష్మణ్, అంజద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 9న ఛలో బస్సు భవన్

**- ఆర్టీసీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి -ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి : ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేస్తామని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రకటించి ఆర్టీసీ కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేసిన ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు తప్పవని కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి హెచ్చరించారు . రాబోవు పి.ఆర్.సి.పరిధిలోకి టి.ఎస్.ఆర్.టి.సీ కార్మికులను చేరుస్తామని.పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని,కాంగ్రేస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టో లో పెట్టీ హామీ ఇచ్చింది. కాంగ్రేసు ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైన ఒక్క రూపాయి ఖర్చు లేని మేనిఫేస్టోలో పెట్టిన యూనియన్లను పునరుద్ధరించలేదు, మిగతా సమస్యలు పరిష్కరించకపోవడం వలన కార్మికులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమసస్యల పరిష్కారానికి 09 న మధ్యాహ్నం 3 గంటలకు బస్సు భవన్ వద్ద మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. కాబట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన వేతన సవరణనను అమలు చేయాలి గత ప్రభుత్వ ముఖ్య మంత్రి ఆర్టీసీలో 2 సంవత్సరాల వరకు యూనియన్ ఎన్నికలు జరుపకూడదని.అప్పటి వరకు సంక్షేమ మండళ్ళ ద్వారా సమస్యలు పరిష్కరించాలని మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేయలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తే ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైన ఒక్క పైస ఖర్చు లేని యూనియన్లను పునరుద్ధరణ చేయలేదు. కాబట్టి వెంటనే ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేయాలి. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని అపాయింటెడ్ డే ప్రకటిస్తామని ఎన్నికలు మేనిఫెస్టో లో హామీ ఇచ్చిరు కాబట్టి వెంటనే విలీన ప్రక్రియ పూర్తి చేయాలి మరియు అపాయింటెడ్ డే ప్రకటించాలి. అన్ని రకాల బకాయిలను చెల్లిస్తామని మేనిఫెస్టో లో హామీ ఇచ్చారు.రిటైర్ అయిన కార్మికులకు 2017 వేతనం సవరణ ప్రకారం గ్రాట్యుటీ, మరియు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ డిఫరెన్స్ డబ్బులు చెల్లించాలి.అక్టోబర్ 2024 నుండి రిటైర్ అయిన వారికి టెర్మినల్ బెనిఫిట్స్ డబ్బులు చెల్లించాలి.2017 వేతనం సవరణ బకాయిలను చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి. అన్ని ఖాలీలను రెగ్యులర్ ప్రాతిపాదికన రిక్రూట్మెంట్ చేయాలి పని భారాలు తగ్గించాలి.కారుణ్య నియామకాల ద్వార మరియు మెడికల్ అన్ ఫిట్ వారి కుటుంబ సభ్యుల పిల్లలు డ్యూటీ చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి. తదితర సమస్యల పరిష్కారానికి 09 రోజున మధ్యాహ్నం 3 గంటలకు బస్సు భవన్ వద్ద జరిగే మహాధర్నా లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలు నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కె.రాజి రెడ్డి పిలుపునిచ్చారు.

# తెలుగు పాటలకు కేరాఫ్ అడ్రస్ సుశీల



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 5 : తెలుగు పాటలు అంటే సుశీల కేరాఫ్ అడ్రస్ అని, ఆమె గాత్రానికి అందరూ అభిమానులేనని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, శృతిలయ ఫౌండేషన్, సిల్వెల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిల్వెల్ సినీ సుస్వరాలు - 80, గాన కోకిల సుశీలమ్మకు క్రౌన్ ఆఫ్ ది మ్యూజిక్ అవార్డు, ప్రముఖ నేపథ్య గాయని విజయలక్ష్మికి ఘంటసాల
మ్యూజిక్ అవార్డ్ 2026 ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం రవీంద్రభారతిలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొని ప్రముఖ నేపథ్య గాయని విజయలక్ష్మికి ఘంటసాల మ్యూజిక్ అవార్డ్ 2026, ఫొటో గ్రాఫర్ యాదగిరి గౌడ్, ఉత్తమ ప్రతిభ అవార్డు లను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారి సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ మధ్య మా ఫ్యామిలీ తో విదేశీ పర్యటన వెళ్ళినప్పుడు సుశీల కలిశారని, నేడు కూడా సుశీల కలవాల్సి ఉండే కానీ, అనారోగ్య కారణాలవల్ల కుదరలేదన్నారు. కల్చరల్ యాక్టివిటీస్ వల్ల మనిషి ఉత్సాహం గా ఉంటారని తెలిపారు.
ప్రతి మనిషి రెగ్యులర్, అండ్ బిజీ లైఫ్ లో ఇలాంటి కార్యక్రమాలు అవసరం అన్నారు. వెంకటస్వామి ఫౌండేషన్, విశాఖ ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని, ఫ్రీ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ పరంగా క్రీడాకారులను కూడా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. సభకు ముందు నవరస గాయని ఆమని ఆధ్వర్యంలో పలు గాయని గాయకులు సుశీల పాడిన చిత్ర గీతాలను ఆలపించి వీక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్, తెలంగాణ రాష్ట్ర సగర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ, ఆదర్శ ఫౌండేషన్ కుసుమ భోగరాజు, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జీటీఎస్, వెంగళరావునగర్ కాలనీ - ఆలయాల హుండీల ఆదాయం లెక్కింపు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి భవానీ శంకర శ్రీ అయ్యప్పస్వామి సాయిబాబా దేవస్థానంలోని హుండీల ఆదాయం లెక్కింపు సోమవారం ఉదయం జరిగింది. గత ఆరు మాసాలలో భక్తులు వేసిన కానుకల మొత్తం 5,12,546 రూపాయలని ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్ తెలిపారు. కాగా వెంగళరావునగర్ ప్రధాన



రహదారిలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని కూడా సోమవారం ఉదయం లెక్కించారు. ఈ హుండీ ఆదాయం 1,21,955 రూపాయలుగా ఈవో సుధాకర్ తెలియజేశారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఈవో గుమ్మడిదల సుధాకర్‌తోపాటు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి.మధుబాబు, ఆలయాల సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కృష్ణ యాదవ్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

**అజయ్‌కుమార్‌ను అభినందించిన కృష్ణ యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమాజీ మంత్రి కృష్ణ యాదవ్‌ను యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ జెఏసి చైర్మన్‌గా ఎన్నికైన అజయ్‌కుమార్ యాదవ్‌ను కృష్ణ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జెఏసి చైర్మన్‌గా రాష్ట్రంలోని యాదవులందరిని ఒక తాటిపైకి తీసుకువస్తామన్నారు. యాదువులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఏసి వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాంప్లెక్స్ పోచమ్మ దేవాలయ వద్ద ఘనంగా అయ్యప్ప స్వాముల పడి పూజ కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీ పోచమ్మ గుడి వద్ద అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పడి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, మాడుగుల రవి, గంట స్వామి, రాహుల్ స్వామి, అభిషేక్, గోపి స్వామి, గోపాల కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ కాలనీలో ముగ్గుల పోటీలు

**హాజరై విజేతలకు బహుమతులు అందజేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై సొంత ఖర్చులతో విజేతలకు బహుమతులు అందజేశారు. కాలనీలలో మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని, పోటీల ద్వారా మహిళల్లో సామాజిక చైతన్యం పెరుగుతుందని ఈ సందర్భంగా కార్పోరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్యానారాయణ, ఉపాధ్యక్షులు రామయ్య, జాయింట్ సెక్రటరీ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ బాషా, ట్రెజరర్ శివ, శంకరయ్య, కార్యవర్గ సభ్యులు సత్యానారాయణరెడ్డి, రమేష్, అనిల్‌కుమార్, సాయి శ్రీ వాత్సవ్, ఫణీంద్ర, నిర్వహణ జడ్జిలు శకుంతల, ప్రవీణ, విజయలక్ష్మి, విజేతలు వెంకట రాధా, మహేశ్వరి, పూజ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ హస్తకళల ప్రదర్శన ప్రారంభం!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ హస్తకళలు అభివృద్ధి సంస్థ , నాబార్డ్ ఆధ్వర్యంలో గోల్కొండ హస్తకళల ప్రదర్శన ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమైంది.తెలంగాణ హస్తకళల అభివృద్ధిసంస్థ ఛైర్మెన్ నాయుడు సత్యానారాయణ లాంఛనంగా ప్రారంభించారు. నాబార్డు సీజీఎం బి.ఉదయభాస్కర్,మేనేజర్ ఎండి మసూద్ అలీ తదితరులు ఈ సందర్భంగా పాల్గొని ప్రసంగించారు. గోల్కొండ క్రాఫ్ట్స్, టెక్స్‌టైల్స్ ప్రదర్శన ఈనెల 14వరకు నిర్వహిస్తున్నామని మేనేజర్ ఎండీ మసూద్ అలీ పేర్కొన్నారు. 130కి పైగా ఉన్న స్టాల్స్‌లో 23కు పైగా అంశాలను ప్రదర్శనకు ఉంచమన్నారు.

# బోయలను ఎస్టీల్లో కలపాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎన్నికల హామీ మేరకు వాల్మీకి బోయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్టీల్లో కలపాలని బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మీనగ గోపి బోయ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బోయ నేతలు బీజే నరసింహనాయుడు వాల్మీకి, అజ్జు భాయ్, కృష్ణయ్య మున్నూరు, కొండయ్య తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన తమ హామీ నెరవేరలేదని ఆవేదన చెందారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తమకు ఎస్టి హామీని ఇచ్చాడని గుర్తు చేశారు. అంతేకాకుండా వాల్మీకి బోయ ఫెడరేషన్ కు పాలకమండలని నియమించాలని కోరారు. ఉద్యమ సమయంలో బోయలపై పెట్టిన కేసులు తక్షణమే ఎత్తేయాలని సూచించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తమ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించేందుకు తమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అమెరికాపై సిపిఐ నేతల ఆగ్రహం ..

**- తక్షణమే నికోలస్ మదురో,సిలియా నీ విడుదల చేయాలి**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వెనీజులా దేశంపై అమెరిక బాంబులతో దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడైన మధురో ఆయన భార్యను బందీలుగా పట్టుకొని పోవటాన్ని నిరసిస్తూ సిపిఐ హైదరాబాద్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం జరిపారు.

ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ, అమెరికా నిరంతరం లాటిన్ అమెరికా దేశాల పైన అనేక ఆర్థిక ఆంక్షలు విధిస్తున్నది. ఆయా దేశాలలో ఉన్న ప్రభుత్వాలను అస్థిర పరిచే ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బిఎస్ బోస్ మాట్లాడుతూ ఒక దేశ సార్వభౌమాధికారం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుని బందీగా చేయడం అంటే ఆధునిక వలస దేశాలను ఏర్పరచుకోవటమేనని అన్నారు. యుద్ధోన్మాద ట్రంపు నిర్ణయాలను ఎదిరిస్తూ ప్రజలందరూ కూడా రోడ్ల మీదికి వచ్చి మధురోకు మద్దతుగా, అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్న వెనీజులా ప్రజలకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఛాయా దేవి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి సీనియర్ నాయకులు ప్రేమ్ పావని, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.వెంకటేశం,నేర్లకంటి శ్రీకాంత్, పడాల నళిని, షేక్ షంషుద్దీన్, మామిడి చెట్ల వెంకటస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్, లెనిన్,షాహిదా బేగం, హైమద్,జ్యోతి,సునీత, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అందజేసిన అర్జీలను సత్వరమే స్పందించి పరిష్కరించాలి : కలెక్టర్ హరిచందన దాసరి

**మొదటిపేజీ తరువాయి...** జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,జి. జితేందర్‌రెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి ప్రజలనుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందజేసిన అర్జీలకు సంబంధిత శాఖల అధికారులు పూర్తిగా పరిశీలించి,సత్వరమే పరిష్కరించాలని,స్వీకరించిన దరఖాస్తులపై ఏండార్స్‌మెంట్‌చేసి,సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 317 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గురుకులం కామన్ ఏట్రన్స్ టెస్ట్-2026 వాల్ పోస్టర్‌ను సంబంధిత అధికారులతోకల్సి ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని అర్హతగల విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పి.డి. హౌసింగ్ ఆశోక్ చక్రవర్తి,ఆర్డీవోలు పి. సాయిరాం,కె. రామకృష్ణ, పి.పి.ఓ. డా. సురేందర్,డిఎంహెచ్ఓ డా. వెంకటి,స్పెషల్ ఏగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జ్యోతి, లా ఆఫీసర్ శ్రీధర్,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు కోటాజీ,జి. ఆశన్న,ఇలియాస్ అహ్మద్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్‌కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ. విజయలక్ష్మి,జిల్లా అధికారులు,అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి విభాగాల పనితీరుపై అధికారులకు

# పూర్తి అవగాహన ఉండాలి




**మొదటిపేజీ తరువాయి...** ఈ నెల 6వ తేదీన ఇంజనీరింగ్ ప్రాజెక్టులు, 7వ తేదీన సానిటేషన్, 8వ తేదీన టౌన్ ప్లానింగ్, 9వ తేదీన మెయింటెనెన్స్ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జోన్ల వారిగా జీహెచ్ఎంసీ వివిధ విభాగాల పనితీరు, వాటి కోర్ విధులపై సమగ్రంగా వివరించేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు సిద్ధం చేయాలని కమిషనర్ విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమాలను అధికారులు సద్వినియోగం చేసుకొని జీహెచ్ఎంసీ పనితీరుపై సమగ్ర అవగాహన పొందడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

సమావేశంలో అదనపు కమిషనర్లు సృజన ,వినయ్ కృష్ణారెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్ , రఘు ప్రసాద్, పంకజ, మంగ తాయారు, సత్యనారాయణ, జోనల్ కమిషనర్లు జి. ముకుందరెడ్డి, అపూర్వ చౌహాన్, కె. చంద్రకళ, రాధికా గుప్తా, రవి కిరణ్, ప్రియాంక అలా, సంచిత్ గంగ్వార్, హేమంత్ బోర్కడే, సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్లు సహదేవ్ రత్నాకర్, జ్యోతి తదితర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శీతాకాలం శిబిరం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో పసుమాముల, కళా నగర్ లో కొనసాగుతున్న ప్రత్యేక శీతాకాల ప్రత్యేక శిబిరాలలో భాగంగా సోమవారం యూనిట్ 1 వాలంటీర్లు కళానగర్లో ఉన్న పట్టణ ప్రకృతి వనం పార్క్ లో ఉన్న కంప చెట్లను, చెత్తను తొలగించి చిన్నపిల్ల ఆడుకోవడానికి అణువుగా పార్కును, పరిసరాలను పరిశుభ్రం చేశారు. యూనిట్ 2 వాలంటీర్లు పసుమాముల గ్రామంలో ఇంటింటికి తిరిగి కుటుంబ పరిస్థితులపై, అక్షరాస్యతపై సర్వే నిర్వహించి కొంతమంది వృద్ధులకు వారి పేర్లను రాయడం నేర్పించారు. కార్యక్రమాలకు గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ హైదరాబాద్ డైరెక్టర్ కె. సుమలత హాజరై మాట్లాడుతూ స్త్రీ పురుషుల సమానత్వం, ఆడపిల్లలపై వివక్ష, ఫోక్సో చట్టం మొదలైన అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్ రామలింగం,భవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఇ. యాదగిరి రెడ్డి, డా.ఎస్.శారదా దేవి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు




# రూల్స్ పాటించాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నాగోల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ సూచించారు. సోమవారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా బండ్లగూడ రాజీవ్ సహ భావన గేటెడ్ కమ్యూనిటీ లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగోల్ ఎంబీఐ అనిత, తదితరు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

### ఎమ్మెల్యే బండారి , కార్పొరేటర్ బన్నాల

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలిపిన ఇందిరా**



ఉప్పల్, జనవరి 05 (సూర్య మేజర్ న్యూస్):చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ కాలనీలో నివసించే ఇందిరా కొద్ది రోజుల క్రితం స్వల్ప అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయి, ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్న ఇందిరాకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 48,000/ వేల రూపాయల చెక్కుని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా ఇందిరా ఇంటికి వెళ్లి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి తాను స్వయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఫైళ్లను పర్యవేక్షించి బాధిత కుటుంబాలకు ఎక్కువ మొత్తంలో డబ్బులు అందించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, అదేవిధంగా ఇందిరా కు ఇకపైన ఎటువంటి సహాయ సహకారాలు అవసరమున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ని సంప్రదించాలని వారికి ధైర్యం చెప్పడం జరిగింది.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల రెడ్డి ,ముద్ధం శ్రీనివాస్ యాదవ్, బీరప్ప గడ్డ బాలు, చిన్న ముదిరాజ్,సాయి గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మైనంపల్లి హన్మంతరావును కలిసిన కాంగ్రెస్ నాయకులు







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : 2026 కొత్త ఏడాది ఆగమ నాన్ని పురస్కరిం చుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పిట్టల శ్రీనివాస్, బాలరాజు యాదవ్, ఎండి ఫరూక్, మల్కాజిగిరి డివిజన్ ప్రెసిడెంట్ సంపత్ గౌడ్ తదితరులు మల్కాజిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరం..

## - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి - జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ..




ఉప్పల్, జనవరి 05(సూర్య మేజర్ న్యూస్):విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచన విధానం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థల పాత్ర అత్యంత కీలకం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్ ను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, తర్కబద్ధమైన ఆలోచన పెరిగితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం ఇచ్చేలా ఉన్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయి అని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధం అని అన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా, ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామని తెలిపారు. పిల్లలు ప్రశ్నించాలి, ఆలోచించాలి. ప్రశ్నించని సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్.కె బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై నాచారం పోలీసుల అవగాహన




ఉప్పల్, జనవరి 05(సూర్య మేజర్ న్యూస్):నాచారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసం2026ను పురస్కరించుకుని కార్తికేయ నగర్ ఇందిరా హై స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల కారణాలు, జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి వివరించారు. నాచారం మరియు హెచ్ఎంటీ నగర్ డెవలప్‌మెంట్ ఫోరం సభ్యుల భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత బలాన్నిచ్చింది.సామాజిక బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాచారం ఎస్‌హెచ్ఓ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ మైబెల్లీ ని పలువురు ప్రశంసించారు.

# సత్తా చాటిన ఏకాగ్ర చెస్ అకాడమీ....

## సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య




సోమాజిగూడ/ మేజర్ న్యూస్: సోమవారం జూబ్లీహిల్స్ లో నిర్వహించిన చెస్ క్రీడల్లో తమ క్రీడాకారులు సత్తా చాటారని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య తెలిపారు. సోమవారం జూబ్లీహిల్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో క్రీడాకారుల విజయాలను తెలియజేశారు. సీటి స్క్వైర్ ఓపెన్ అండ్ చిల్డ్రన్స్ చెస్ టోర్నమెంట్ను ఆదివారం మాదాపూర్ లో నిర్వహించారని మొత్తంగా 407 పాల్గొనగా అందులో 207 మంది ఓపెన్ క్యాటరిగీలో, 200 మంది చిల్డ్రన్స్ క్యాటగిరీలో పాల్గొన్నారని చెప్పారు. ఓపెన్ క్యాటగిరీలో ఏకాగ్ర చెస్ అకాడమీ క్రీడాకారులు మొదటిస్థానంలో సంతోష్ హరిహరన్, రెండవస్థానంలో షేక్ మొహమ్మద్ ఇర్ఫాన్, మూడవస్థానంలో షన్ముఖ, చిల్డ్రన్స్ క్యాటరీగిలో అండర్-8లో ఉజ్మా, దివాన్, అండర్-10 క్యాటగిరీలో హంపీ, జయాదిత్య, అండర్-12 క్యాటగిరీలో రుషిక, వర్షిత్ , అండర్-14 క్యాటగిరీలో శశిరేఖ, సత్యతేజ విజేతలుగా నిలిచారని చెప్పారు. విజేతలకు నిర్మాత గిరీష్ రెడ్డి , టోర్నమెంట్ నిర్వాహకులు సంజయ్ లు బహుమతులను అందజేశారు. ఏకాగ్ర చెస్ క్రీడాకారులు విజయాలు సాధించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు,

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

▶▶ శుచి, శుభ్రత పాటించి రుచికరమైన ఆహారాన్ని అందించాలి

▶▶ యం.ఎస్ బిర్యాని పాయింట్ ప్రారంభోత్సవంలో నేనావత్ సూర్య నాయక్ న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యవత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలని శ్రీ గాయత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్య క్షులు, బిఎన్‌రెడ్డినగర్, ఇంజా పూర్ బంజారా వెల్ఫేర్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ సూచించారు. సోమవారం ఇంజాపూర్ లో ఇంద్రావత్ లక్ష్మన్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ అండ్ బిర్యానీ పాయింట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సూర్య నాయక్ విశిష్ట అతిధిగా పాల్గొని షాప్ యజమాని లక్ష్మణ్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యనాయక్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పలాలను అందజేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నాయకత్వంలో మంజూరైన మొత్తం 174 మంది లబ్ధిదారులకు రూ.64,57,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అందుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం అందేలా చూసే నాయకులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా కుదేలైన నిరుపేదలకు ఈ సాయం ఎంతో అవసరమవుతుందని అన్నారు. అర్హులైన ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



అమీర్ పేట,మేజర్ న్యూస్:శ్రీదేవి రజక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది.క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.బికెగూడ పార్క్ వద్ద సోమవారం జరిగిన కార్యక్రమానికి అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు ఎస్ఎస్ రావు ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. సంఘం సభ్యులతో కలిసి 2026 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో,సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ మార్గదర్శనంలో కాంగ్రెస్ శ్రేణులు అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా ఎస్ఎస్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీదేవి రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు తామాడ శ్రీనివాస్,వాడాడి వెంకన్న,సభ్యులు పత్తియాల సత్యనారాయణ,పూడివలస సింహాసనం, కోరంగి రామ్మూర్తి,ఎస్ గణేశ్, వి సత్యనారాయణ,పి స్వామి,టి రాము,ఎస్ నాగేశ్వర రావు,రాంబాబు తదితరులున్నారు.

# మెరుగు మనోజ్ యాదవ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :మెరుగు మనోజ్ యాదవ్ 70 వసంతాలు పూర్తి చేసుకొని 71 వ వసంతంలోకి అడుగుడుతున్న సందర్భంగా అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో మనోజ్ యాదవ్ తన 71 వ పుట్టినరోజును తన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి శాలువాలతో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలాయి బలాయి తీసు కుంటూ మితా యిలు పంచు కొని తీపి కబుర్లు చెప్పు కున్నారు. తరువాత మనోజ్ యాదవ్ తన పుట్టినరోజు ను తన కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం , దేవరుప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ,కనకటి మల్లేష్ గౌడ్, దేవరుప్పల కుమార్, పూజారి సోమయ్య గౌడ్, గంగాధర్ ,తండు అంజయ్య గౌడ్, కొండ హంశారామ్ , నక్క రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# జీతం మీద బతికే ఉద్యోగులకు పెన్షన్ ఉండాలి

**- 9 న తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభ - పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్ కృష్ణయ్య**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ లో జీతం మీద బతికే ఉద్యోగులకు పెన్షన్ ఉండాలని ,2004 ముందున్న ఉద్యోగులతో పాటు, తర్వాత ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్క్లబ్లో తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమార స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 9న వరంగల్లోని ఆకుతోట కన్వెన్షన్ హాలులో మధ్యాహ్నం 2: 30 గంటలకు జరిగే మహాసభకు విద్యుత్ ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు . తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. 24 వేల మంది ఆర్టిజన్లను, తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈపీఎఫ్ డబ్బులపై ఉన్న సీలింగ్ ని ఎత్తివేయాలని కోరారు. విద్యుత్ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని చెప్పారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ బీసీలకు అమలు చేయాలని అన్నారు. జ్యూడిషరీ విభాగంలో బీసీలకు జరుగుతున్న అన్యాయం ను అడ్డుకునేందుకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మహాసభ పోస్టర్ ను విద్యుత్ ఉద్యోగ నేతలతో కలిసి ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, నాయకులు జి బ్రహ్మేంద్రరావు ,ఏం విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ ,యాదగిరి, బొబ్బిలి మురళి, అశోక్ కుమార్ , మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

**–మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్**




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సుమారు 9 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయనాధి చెక్కులను సీతాఫలమండిలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ సోమవారం కార్పొరేటర్లు, అధికారులు, నేతలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను అందించడంలో తాము అగ్ర స్థానంలో నిలుస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలను పొందేందుకు దళారీలను ఆశ్రయించరాదని, ఎవరికి డబ్బులు చెల్లించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరటర్‌లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల లోపాలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన వినోద్ కుమార్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్‌కు చెందిన పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల లోపాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మూసాపేట్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీల్లో పనిచేయని స్ట్రీట్ లైట్లు, పెరుగుతున్న దోమల బెడద, రోడ్లపై చెత్త పేరుకుపోవడం, అనధికార పార్కింగ్, అలాగే రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేసిన వ్యాపార కేంద్రాల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజా జీవనం మరింత అస్తవ్యస్తంగా మారే ప్రమాదం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ సమస్యలపై పరిశీలన చేపట్టి దశలవారీగా పరిష్కార చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాము, వెంకటరమణ, సూరిబాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేకల సారంగపాణి ముదిరాజ్‌కి సన్మానం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి ముదిరాజ్‌ని, భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా న్యూ అశోక్ నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా మరియె మెమెంటో తో సత్కరించడం జరిగిందని మధు ముదిరాజు తెలిపారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ సమాజం కోసం సంఘం కోసం పనిచేస్తున్న బంధు మిత్రులందరికీ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని సేవా కార్యక్రమాలు చేస్తూ సంఘం నాయకులు ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సంఘం అభివృద్ధికి పాటుపడాలని మేకల సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ అశోక్ నగర్ ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి. మధు ముదిరాజ్, ఉపాధ్యక్షులు బాబు ముదిరాజ్, రాజు ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, కోశాధికారి శ్రవణ్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంపాపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఇడుకుళ్ళ విజయనాథ్ గుప్తా

**ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఇడుకుళ్ళ విజయనాథ్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చంపాపేటలోని శ్రీరామ కన్వెన్షన్ హాల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా ,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గంద సురేష్ గుప్తా ,ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి కిరణ్ కుమార్ గుప్తా ,కోశాధికారి బద్రీనాథ్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా వాసవి సేవా దళ్ అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్తా, ముఖ్య అతిథులుగా హాజరై ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే జిహెచ్ఎంసి, మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా మద్దతు పలకాలని ఆయన కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఏ పార్టీ నుండి ఆర్యవైశ్యులు నిలబడిన వారికి పార్టీలకతీతంగా ఓటు వేసి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సందర్భంగా నూతన అధ్యక్షులు విజయనాథ్ గుప్త మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన చంపాపేట ఆర్యవైశ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం తో పాటు సంబంధిత సంఘాల ప్రతినిధుల సమన్వయంతో ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి కిరణ్ కుమార్ గుప్త మాట్లాడుతూ ఈ సంఘాలకు మండల సంఘాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆర్య వైశ్యులు పోటీలో ఉంటే తాము పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు విజయనాథ్, ప్రధాన కార్యదర్శి ఊరే మధుసూదన్ గుప్తా ,కోశాధికారి సిహెచ్ నరేష్, అన్న ప్రసాద వితరణ కమిటీ కన్వీనర్ బచ్చు మహేష్ గుప్తా, వారి కమిటీ సభ్యులను జిల్లా కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు అర్ధం లక్ష్మయ్య గుప్తా, తాడేపల్లి వెంకటేశం గుప్తా, కొత్త రవి గుప్తా ,కుంచారపు రాజు గుప్తా , నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, సాయిరాం గుప్తా ,ఊరే రవీందర్ గుప్తా ,రమణయ్య గుప్తా, ఎల కుర్తి జగన్ గుప్తా, బెల్దే గురుమూర్తి, సోమ శ్రీనివాస్, మంచి కంటి యాదగిరి ,సోమ వెంకటేష్, వి వి సుబ్రహ్మణ్యం, ఎంవి రమణయ్య ,సుందరయ్య, తోట యాదగిరి జి కవిత గంప పద్మ ,రూప రాణి ,కటకం నిర్మల, బండారు శారద, సోమా సరిత, ఆకుతోట సంగీత , ఆలంపల్లి నాగమణి , బెల్దే కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**చలి కాలంలో పేదలకు తోడుగా నిలవడం సామాజిక బాధ్యత వీరు యాదవ్**

# హైదర్‌నగర్‌లో దుప్పట్ల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో రోడ్లపై నివసిస్తున్న నిరుపేదలకు ఉపశమనంగా బీజేపీ నాయకులు వీరు యాదవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం డివిజన్‌లోని పలు ప్రాంతాలలో చేపట్టగా, అవసరమైన వారికి దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి కాలంలో పేదలకు తోడుగా నిలవడం సామాజిక బాధ్యత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభల్లో చేరాల నారాయణకు ఘన సత్కారం

**-తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న చేరాల నారాయణ**
**-కలయిక ఫౌండేషన్ చైర్మన్, జన అధికార సమితి, బి ఐ సి సి ఐ అధ్యక్షులు, సేవలందిస్తున్న చేరాల నారాయణ**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ మూడవ తెలుగు మహాసభల్లో జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ కు ఘనంగా సత్కరించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ వేడుకల్లో భాగంగా చేరాల నారాయణతో పాటు పలువురు తెలుగు మహాసభలకు హాజరయ్యారు. కలయిక ఫౌండేషన్ చైర్మన్, బి ఐ సి సి ఐ అధ్యక్షులు, జన అధికార సమితి అధ్యక్షులుగా కొనసాగుతున్న తెలుగు భాష కోసం విదేశాల్లో సైతం పలు కార్యక్రమాలు నిర్వహించి తెలుగువారిని ప్రోత్సహించడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ప్రపంచ తెలుగు మహాసభలకు చేరాల నారాయణ హాజరయ్యారు. సన్మానం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష అమృతం లాంటిదని తెలుగు భాషను ప్రతి ఒక్కరు నేర్చుకుంటూనే ఇతర భాషలపై దృష్టి సారించాలని సూచించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం తాను ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నానని తెలిపారు. మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మహిళలకు అండగా రక్షణ చట్టాలు : సీఐ సైదయ్య

▶▶ అరుందతినగర్‌లో సీడీఈడబ్ల్యూ కుషాయిగూడ, జవహర్‌నగర్ పోలీసు ఆధ్వర్యంలో అవగహన

▶▶ గుర్తుతెలియని వ్యక్తులకు ఇళ్లు కిరాయికి ఇవ్వకూడదు

▶▶ అనుమానస్పద వ్యక్తులుంటే పోలీసులకు తెలపగలరు






జవహర్ నగర్, మేజర్‌న్యూస్: మహిళలకు రక్షణ చట్టాలు అండగా ఉన్నాయని జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య అన్నారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్‌పిఎఫ్ అరుందతినగర్‌లో సీడీఈడబ్ల్యూ కుషాయిగూడ, జవహర్‌నగర్ పోలీసు ఆధ్వర్యంలో సోమవారం అవగహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ సాధికారిత, మహిళ చట్టాలు గృహ హింస చట్టం పని చేసి చోట లైంగిక వేదింపుల చట్టం, బాల్య వివాహాలు వంటి పలు పథకాల గురించి కార్యక్రమంలో మహిళలకు అవగహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ సైదయ్య మాట్లాడుతూ... కులమతంతో ఏలాంటి సంబంధం లేకుండా దేశంలోని ప్రతి మహిళకు గృహ హింస చట్టం వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. గృహ హింస మహిళల సమస్య మాత్రమే కాదని, దాని ప్రభావం సమాజంలోని అనేక స్థాయిలో ఉంటుందని, మహిళలు ధైర్యంగా ముందుకు వస్తేనే దీన్ని నిరోధించగలమని పేర్కోన్నారు. మహిళలు బయపడాల్సిన అవసరం లేదని, వారికి అండగా రక్షణ చట్టాలు ఉన్నాయని ధ్యైర్యంగా ముందుకు రావాలని తెలిపారు. వివాహనంతరం భార్యభర్తలు ఎలాంటి గొడవలు లేకుండా కలిసి జీవించాలని, చిన్నచిన్న వివాదాలపై కేసులు నమోదు చేయించి దూరంగా ఉండొద్దని సూచించారు. అనంతరం కొత్తవారికి ఇండ్లు కిరాయికి ఇచ్చే యజమానులు అద్దె తీసుకునే వారి ఆధార్‌కార్డు తనిఖీ చేసి ఇవ్వాలన్నారు. గుర్తుతెలియని వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వరాదని, అనుమాన స్పద వ్యక్తులుగా ఉంటే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో అడ్మిన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌నాయక్, సబ్ ఇన్ స్పెక్టర్ మమత, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు

### గణేష్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ వంగ నరేష్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; గణేష్ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు వంగా నరేష్ నాయకత్వంలో కంటోన్మెంట్ వార్డ్ నెం. 2 నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు హ్యాపీ న్యూ ఇయర్ 2026 శుభాకాంక్షలు తెలిపారు. రఫీక్, నయీమ్, బాల్ రాజ్, తౌఫీక్, గఫార్, షాహెద్, యూసుఫ్, నాసర్, బాద్షా, రహీం, వేణు, సాయి ఈ సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన,జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే**

**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం లో అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన (శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి జోన్లు), జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే , సూపరింటెండింగ్ ఇంజనీర్ శంకర్, డిప్యూటీ కమిషనర్ శేరిలింగంపల్లి ప్రశాంతి, మియాపూర్ సర్కిల్ శశిరేఖ, నర్సింగ్ సర్కిల్ కృష్ణమోహన్ రెడ్డి, అమెన్పూర్ సర్కిల్ ప్రదీప్, పటాన్‌చెరు సర్కిల్ సురేష్ తదితర ఉప కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ ఆఫీసర్, గేమ్స్ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన మాట్లాడుతూ, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## ఇండోనేపాల్ అండర్19 ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో అహరోన్‌కు గోల్డ్ మెడల్...

**అహరోన్‌ను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే గాంధీ**



కొండాపూర్,మేజర్ న్యూస్ : నేపాల్ దేశంలోని పోక్రలో రంగసాల స్టేడియంలో 2025 డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 3 వరకు జరిగిన ఇండోనేపాల్ అండర్19 ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో బిహెచ్‌ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం చదువుతున్న అహరోన్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా అహరోన్‌ను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రం,సౌత్ ఇండియా నుంచి ఒక్కడే ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం గర్వకారణమని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి సాధ్యమవుతుందని, క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అహరోన్ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, లెక్చరర్ ఖాసీం పాల్గొని ఎమ్మెల్యే గాంధీకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ కెమెరా ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ డివిజన్ పరిధిలో సీఐ మక్బూల్ జానీ సీసీ కెమెరా ప్రారంభించారు. బండ్లగూడలోని కేతన ఎవెన్యూ కాలనీవాసుల సహకారంతో 16 కమ్యూనిటీ కెమెరాలను స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్రబాబు, ధనంజయ్, హరి, సిరివి అసోసియేషన్ సభ్యు పాల్గొన్నారు.

## పురస్కార వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది



హయత్ నగర్, మేజర్ న్యూస్: బాపు పురస్కార వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం తెలంగాణ సారస్వత పరిషత్, బోగ్గులకుంట, ఆబిడ్స్ లో ఫౌండర్ సెక్రటరీ సురేందర్, అధ్యక్షురా పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక రంగానికి చిరస్మరణీయుడైన ప్రముఖ రచయిత, కథానాయకుడు బా 92వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మధుసూదన్ చారితో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా బా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రముఖ దర్శకు, రచయిత, సంగీత దర్శకు చిత్రకారు, ప్రకృతి ఆరాధకు వంశీకి బాపు పురస్కారం ప్రదానంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బా తెగు సాహిత్యం, నాటక రంగం, రచనా రంగాల్లో చేసిన సేవ చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు.

# ఘనంగా 'భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్' – 6 వ వార్షికోత్సవం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ –బీబీజీ 6వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నెట్ వర్క్ గ్రూప్‌లో ఇప్పటివరకు 3800కు పైగా సభ్యులు ఉన్నారు. ఆర్థికప్రయోజనాలకోసం నెట్ వర్క్‌గా ఏర్పడి నగరంలోని వివిధ బ్యాంకుల్లో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు బలమైన గ్రూప్ గా తయారయ్యారు.
టీఎస్‌వీ ప్రసాద్ (అధ్యక్షుడు), కార్యదర్శి తులసీ కృష్ణమూర్తి, లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. 17మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వాసవి గోల్డ్ అండ్ డైమెండ్స్ అధినేత రాజు మడిపడిగె,సత్యవతి ప్రసన్నలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 2లక్షల విరాళాన్ని సంస్థ 6వ వార్షికోత్సవ నిర్వహణకు ఇవ్వడం పట్ల టీఎస్‌వీ ప్రసాద్ హర్షం వ్యక్తం చేసారు .రాజు తాను వ్యాపారంలో ఎదిగిన తీరును వివరించారు. విశ్వవ్యాప్తంగా 100బ్రాంచీలను ఏర్పాటుచేయాలనే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తుందని రాజు పేర్కొన్నారు. వివిధ స్కీంలను ఆయన ప్రకటించారు. తరిగొండసాంబశివరావు,మారుతీరావు,విద్యాసాగర్,నెహ్రూ, వెంకటాచలం, సుధాకర్, వేణుగోపాలరావు, తోట సాంబశివరావు,కుమార్ .ప్రసాద్,బద్రీనాథ్ పాల్గొన్నారు. బీబీజీ అందించే వివిధ సేవలను, స్కీములను సంస్థ వివరించింది. లైఫ్ మెంబర్స్‌ను, ఫ్యామిలీ మెంబర్స్‌ను , వివిధ క్యాటగిరీలో ఉన్న సభ్యులను ఈసందర్భంగా సత్కరించారు. మహిళావిభాగం సభ్యులు పాల్గొన్నారు. రచయిత్రులు బంజారు సుజాతాశేఖర్, అనురాధ పాల్గొన్నారు. మహిళావిభాగం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆదిత్య శ్రీశైలం లడ్డూలను అందించారు. డా. భూషణ్‌రాజు ,మారుతీరామ్‌లు పాల్గొన్నారు. బీబీజీ లక్ష్యాలు దృక్పథం, ఆరోగ్యసూత్రాలను ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు, వక్తలు వివరించారు.

# జ్ఞాపకాలను గుర్తుచేసిన 'హోంకమింగ్'



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని 'హోంకమింగ్-2025' పేరిట నిర్వహించినట్టు డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులను ఒకచోట చేర్చి, ఉమ్మడి వారసత్వం, శాశ్వత సంబంధాల వేడుకలో ఒక చిరస్మరణీయమైన మైలురాయిగా నిలిచిపోయేలా చేసిందన్నారు. ఇందులో పాల్గొన పూర్వ విద్యార్థులు తమ ప్రియమైన జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకోవడం, వ్యక్తిగత అనుభవాలను ఇతరులతో పంచుకోవడం, వారి వృత్తిపరమైన ప్రయాణాలపై అవగాహనను కల్పించినట్టు తెలిపారు.అర్థవంతమైన సంభాషణలకు ఒక శక్తివంతమైన వేదికను ఈ కార్యక్రమం అందించిందన్నారు.విద్యార్థులలో ప్రేరణను పెంపొందిస్తూ విద్యాసంస్థ, దాని పూర్వ విద్యార్థుల మధ్య జీవితకాల బంధాన్ని బలోపేతం చేసినట్టు డైరెక్టర్ తెలిపారు. ఇది గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క శాశ్వత వారసత్వానికి, బలమైన, విద్యా సమాజాన్ని పెంపొందించడానికి దాని నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక తీపి జ్ఞాపకంగా మార్చిన పూర్వ విద్యార్థులు, అతిథులందరికీ డైరెక్టర్ మిశ్రా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థుల సమన్వయకర్త స్నేహ ఎస్. రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సూక్ష్మ ప్రణాళిక, సమన్వయం ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భవిష్యత్తును రూపొందించడంలో సమాజం, ఉమ్మడి చరిత్ర, సామూహిక వృద్ధి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసే శక్తివంతమైన సాధనంగా ఈ హోంకమింగ్ నిలిచిందన్నారు. ఈ సంబంధాలను బలోపేతం చేయడానికి, రాబోయే తరాలకు చెందినవారనే భావాన్ని పెంపొందించడానికి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కట్టుబడి ఉందని డైరెక్టర్ తెలిపారు.

# కేపీహెచ్‌బీలో 'హరిత ఐవీఎఫ్ కేంద్రం' ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరంలోని కేపీహెచ్‌బీ ఫేజ్ 1లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన 'హరిత ఐవీఎఫ్ మరియు సంతానోత్పత్తి కేంద్రం'ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు ముఖ్య అతిథులుగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. "ఆశల చిగురు కొత్త ఆరంభం" అనే నినాదంతో మహిళలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా అత్యాధునిక సంతానోత్పత్తి వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ఈ కేంద్రం ఒక ఆశాకిరణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాస్టర్ కె. శ్యామ్ కిషోర్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హరిత, డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ, సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని రోగులందరికీ ఉచితంగా వైద్య సంప్రదింపులు అందిస్తున్నామని, జనవరి 31 వరకు ఐవీఎఫ్ చికిత్సలపై 20 శాతం రాయితీ అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కేంద్రంలో అత్యాధునిక భ్రూణ శాస్త్ర ప్రయోగశాల, అనుభవజ్ఞులైన వైద్యులు,



ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని వైద్య బృందం తెలిపింది. సంతాన సమస్యలతో బాధపడుతున్న దంపతులు ఈ ఉచిత వైద్య సంప్రదింపుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గైనకాలజీ సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ శాంతకుమారి, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల అనగాని, వైద్య సంఘం కేపీహెచ్‌బీ శాఖ అధ్యక్షుడు డాక్టర్ చంద్రమోహన్, మాజీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారి పనబాక కృష్ణయ్య, విజయవాడ సహాయ పోలీస్ కమిషనర్ కె. ప్రకాష్ రావు, దైవ సేవకురాలు వై. ఏంజెల్ దేవి తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బ్రేక్స్ ఇండియా నుంచి రేవియా హై-పెర్ఫార్మెన్స్ క్లచ్‌ల ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలోని విభిన్న డ్రైవింగ్ పరిస్థితుల్లో కమర్షియల్ వాహనాలు, ట్రక్కులు, బస్సుల అధిక పనితీరు అవసరాలను తీర్చేలా రూపొందించిన రేవియా క్లచ్‌లను పరిచయం చేస్తూ, బ్రేక్స్ ఇండియా తన మొబిలిటీ సొల్యూషన్స్ పోర్ట్‌ఫోలియోను విస్తరించిందని బ్రేక్స్ ఇండియా ఆఫ్టర్‌మార్కెట్ బిజినెస్ యూనిట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అయిన ఎస్. సుజిత్ నాయక్ అన్నారు. ప్రీమియం ఫ్రిక్షన్ మెటీరియల్స్ బలపరిచిన స్ప్రింగ్ టెక్నాలజీతో అభివృద్ధి చేసిన రేవియా క్లచ్‌లు, భారీ లోడ్లు, కఠినమైన ఎత్తులు, ఘనమైన నగర ట్రాఫిక్, అలాగే దీర్ఘదూర ప్రయాణాల్లోనూ బలమైన దీర్ఘకాలికత, ఉత్తమ ఉష్ణ నియంత్రణ, స్థిరమైన శక్తి ప్రసరణను అందిస్తాయి. తక్కువ వాడకం ఎక్కువ సేవా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేసిన ఈ క్లచ్‌లు, ఫ్లీట్ ఆపరేటర్లకు వాహన నిలిచిపోవు సమయాన్ని తగ్గించి, నిర్వహణ ఖర్చులను తగ్గించి, వాహన వినియోగాన్ని గరిష్టం చేయడంలో సహాయపడతాయి. రేవియా క్లచ్ ప్లేట్లతో, చక్రం చుట్టూ ఉన్న కీలక ఉత్పత్తులను కవర్ చేయాలనే మా వ్యూహంలో బ్రేక్స్ ఇండియా మరో కీలక అడుగు వేస్తోంది. బ్రేక్ సిస్టమ్‌ల నుంచి క్లచ్‌ల వరకు, భారతదేశానికి సమగ్ర మొబిలిటీ పరిష్కారాలను అందించాలనే మా వాగ్దానాన్ని మరింత బలపరుస్తున్నాం. వాహనాన్ని ఆపే వ్యవస్థల విషయంలో మాకు ఎప్పటి నుంచో విశ్వాసం ఉంది; ఇప్పుడు అదే విశ్వాసాన్ని వాహనాన్ని నడిపించే భాగాలకూ విస్తరిస్తున్నాం," అని బ్రేక్స్ ఇండియా ఆఫ్టర్‌మార్కెట్ బిజినెస్ యూనిట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అయిన ఎస్. సుజిత్ నాయక్ తెలిపారు. భద్రతకు అత్యంత కీలకమైన ఆటోమోటివ్ సిస్టమ్‌లలో దశాబ్దాల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన రేవియా క్లచ్‌లు, భారత మార్కెట్‌కు నమ్మదగిన, ఉన్నత నాణ్యత గల భాగాలను అందించాలనే మా కట్టుబాటును మరింత బలపరుస్తున్నాయి అని అన్నారు.

## తెలంగాణ పొలిటికల్ జేఏసీ కార్యాచరణ ప్రకటన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ పొలిటికల్ జేఏసీ తమ ఉద్యమ కార్యాచరణను సోమవారం ప్రకటించింది. ఈ సందర్భంగా పొలిటికల్ జేఏసీ చైర్మన్ నరాల సత్యనారాయణ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జనరల్ సెక్రెటరీ బత్తుల సోమయ్య తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్లు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఈ నెల 29న ధర్నా చౌక్ లో మహా ధర్నాకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఫిబ్రవరి 5న బీసీల 42% రిజర్వేషన్ల సాధన కోసం బీసీ మహా గర్జన, గోదావరి జలాల విషయంలో జరుగుతున్న అన్యాయంపై ఫిబ్రవరి 15న లక్డీకపూల్ సెంట్రల్ కోర్టు హాలులో ప్రజెంటేషన్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రైతుబంధు రూ .15 వేలు, రుణమాఫీ రెండు లక్షలు, రైతుల ఎరువుల కొరతపై ఫిబ్రవరి 25న ధర్నా చౌక్ లో మహాధర్నా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ మార్చి మూడున మహిళల మహా ధర్నా చేపడుతున్నట్లుగా ఆయన తెలిపారు. జేఏసీ ప్రకటించిన ఈ కార్యాచరణలో తెలంగాణ వాదులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అనంతుల మధు, కొండేటి శంకర్, పాలకుర్తి కృష్ణ, కంచర్ల మంజుష, చెంచు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజాపురం సర్పంచ్‌గా జర్నలిస్ట్ దామోదర్ రెడ్డి గెలవడం అభినందనీయం

- 20 ఏళ్లకు పైగా జర్నలిస్టుగా సేవలందించిన దామోదర్ రెడ్డి
- సొంత గ్రామంలో సర్పంచ్ గా గెలుపొందారు
- జర్నలిస్టుగా, సర్పంచ్ గా ప్రజలకు సేవలు అందించడం హర్షనీయం
- రెడ్డి సంఘం నాయకులు కాముని నరసింహారెడ్డి





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని డోర్నకల్ నియోజకవర్గం దంతాలపల్లి మండలం రామనుజాపురం సర్పంచ్ గా జర్నలిస్టుగా పనిచేసిన దామోదర్ రెడ్డి గెలుపొందడం అభినందియమని రెడ్డి సంఘం నాయకులు కామెడీ నరసింహారెడ్డి అన్నారు. కూకట్ పల్లి ప్రాంతంలో 20 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా సేవలందించిన దామోదర్ రెడ్డి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రామానుజాపురం గ్రామ పంచయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. జర్నలిస్టుగా నిస్వార్థంగా సేవలు అందించిన దామోదర్ రెడ్డి పుట్టిన ఊరులోనే గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలుపొందారని అన్నారు. జర్నలిస్ట్ అయినా రాజకీయ నేత అయిన ప్రజలకు సేవలు అందించే విభాగాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను రామానుజపురం ప్రజలకు అందేలా చూస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ప్రతి ఒక్కరికి విద్య, ఉచిత వైద్య సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటారని ఆకాంక్షించారు. యువతకు క్రీడారంగంలో ప్రత్యేకంగా ప్రోత్సహించాలని సూచించారు. రామానుజాపురం ప్రజలకు మెరుగైన సేవలు అందించి రాష్ట్రంలోని ఉత్తమ సర్పంచ్ గా పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## అలరించిన ఏఎస్టీ సూపర్ సింగర్స్ గ్రాండ్ ఫినాలే



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో రాజేశ్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించిన ఏఎస్టీ సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలే వేదికపై యువత నుంచి పెద్దల వరకు తమ గాన ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. జూనియర్ విభాగంలో రోహన్ అగ్రవాల్, సీనియర్ విభాగంలో విశ్వనాథ్ అగ్రవాల్ తమ మధుర స్వరాలతో మంత్ర ముగ్ధులను చేస్తూ ప్రథమ స్థానాన్ని సాధించారు. సోమవారం నిర్వహించిన సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం మహారాజా అగ్రసేన్ జీ పూజా అర్చనతో ప్రారంభమైంది. న్యాయ నిర్ణేతలుగా వీణ మ్యూజిక్ ఛైర్మన్ కె.సి. మాలూ, ప్రసిద్ధ ఘజల్ గాయకుడు శరద్ గుప్తా, ప్రముఖ గాయని అపూర్వా గురు హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ సభ్యత్వ కార్యక్రమానికి సంబంధించిన యాప్ ను ఆవిష్కరించారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అందరినీ స్వాగతిస్తూ ఈ సభ్యత్వ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ సమాజంతో అనుసంధానం చేయాలన్నదే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులుగా గౌరవ్ అగ్రవాల్ (రాజేశ్ కార్పొరేషన్), సమాజ సలహాదారు బద్రీవిశాల్ బంసల్, గౌరవ మంత్రులు, ఉపమంత్రులు, ఖజానాదారు, వైస్ ఛైర్మన్, కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రాంతాల అగ్రవాల్ సమాజ శాఖల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వైఎంసిఏలో వృద్ధుడి మృతదేహం ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ, వై ఎం సి ఎస్ సర్కిల్లో శుక్రవారం అనాథ వృద్ధుడి మృతదేహాన్ని కనుగొన్నామని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. ఈ శవం పవన్ టిఫిన్ సెంటర్ కు ఎదురుగా పడి ఉన్నట్లు తెలిపారు. వయసు దాదాపు 60 నుంచి 65 ఏళ్లుగా, ఎత్తు 5.5 అడుగులు, చామన చాయ రంగులో ఉన్నట్లుగా చెప్పారు. వివరాల ప్రకారం ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపడితే స్టేషన్ కు వచ్చి సంప్రదించాలని కోరారు.

# లగ్జరీ బైక్ దొంగల ముఠా అరెస్ట్...

## 21 బైకులు స్వాధీనం చేసుకున్న మియాపూర్ పోలీసులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఖరీదైన బైక్‌లే వారి లక్ష్యం. అత్యంత ఖరీదైన బైక్‌లు కనిపిస్తే ఆ గ్యాంగ్ వెంటనే ఎత్తుకుపోతుంది. రూ.లక్షల విలువైన కేటీఎం, బుల్లెట్, అపాచీ వంటి ఖరీదైన బైక్‌లను దొంగతనం చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రేమతో కొన్న బైక్‌లు దొంగతనానికి గురవుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న బైక్ దొంగల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం మీడియా సమావేశంలో మియాపూర్ ఏసీపీ వై. శ్రీనివాస్ కుమార్ వివరాలను వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీలోని రాజమండ్రికి చెందిన సాయి కిరణ్ (23) బైక్ రిపేర్లు చేస్తుండేవాడు. దీంతో సునాయాసంగా బైక్‌ల తాళాలు తీసి దొంగతనానికి పాల్పడుతున్నాడు. ఒక గ్యాంగ్‌ను ఏర్పాటుచేసుకుని ఖరీదైన కేటీఎం, బుల్లెట్ వంటి బైక్‌లను దొంగతనాలు చేస్తున్నాడు. అతడి గ్యాంగ్‌లో లీల సాయి (21), విజయశివ సాయి ప్రసాద్(25), గెడ్డం ప్రవీణ్ (25) ఉన్నారు.కేపీహెచ్ బి,అమీన్‌పూర్, చందానగర్, గచ్చిబౌలి, మియాపూర్, ఆర్‌సీ పురం ప్రాంతాల్లో మొత్తం 21 బైకులు చోరీ చేసినట్లు గుర్తించారు.నిందితుల నుంచి 21 ద్విచక్ర వాహనాలు, టూల్ కిట్, ఇంజిన్‌ఛాసిస్ నంబర్లు మార్చే పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును మధాపూర్ డీసీపీ రితి రాజ్, ఐపీఎస్ పర్యవేక్షణలో మియాపూర్ క్రైం స్టాఫ్ విజయవంతంగా ఛేధించింది.ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా పార్క్ చేసి, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే డయల్100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సమాచారం తెలుసుకున్న మియాపూర్ పోలీసులు సాయి కిరణ్ ముఠాను అరెస్ట్ చేశారు. సాయికిరణ్‌తోపాటు లీల సాయి చిక్కగా.. దొంగతనం కేసులో విజయ్ శివ సాయి ప్రసాద్ (25) ప్రస్తుతం అనకాపల్లి పోలీసు పరిధిలో ఉన్నాడు. మరో గ్యాంగ్ సభ్యుడు గెడ్డం ప్రవీణ్ (25) పరారీలో ఉన్నాడు. వీరంతా నలుగురు ఏపీకి చెందిన ముఠా. గతంలో అత్తాపూర్‌లో కూడా ఒక కేసు నమోదు అయింది. గతంలో జైలుకు వెళ్లిన అతడి తీరు మారలేదు. మెకానిక్ వృత్తి కావడంతో బైక్‌లను ఈజీగా లాక్ తీసి చోరీలు చేస్తున్నాడు. అన్ని విలువ చేసే బైక్స్ దొంగతనం చేస్తాడు. చోరీ చేసిన బైక్స్ అన్ని యమహా కేటీఎం, డ్యూక్ బైక్స్ ఉన్నాయి. బైక్ చేసిస్ నెంబర్ కూడా కూడా మార్చి అమ్ముతాడు.కిరణ్ సాయి, లీల సాయి ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు మియాపూర్ ఏసీపీ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. రూ.80 లక్షల విలువ చేసే 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిపై చీటింగ్, ఫోర్జరీ కేసులో కూడా నమోదు చేశామని.. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సెక్రటేరియత్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని ఏఐసీసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తన వంతు పాత్రగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తీవ్ర కృషి చేసిన రవిశేఖర్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. రవిశేఖర్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా అవగాహన కల్పించాలని, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరుకునే విధంగా కృషి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి రవిశేఖర్‌రెడ్డికి సూచించారు. సీఎం ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తానని రవిశేఖర్‌రెడ్డి అన్నారు.

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రమేష్ గంగుల జిపిఆర్





మాదాపూర్,మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం పోతుల రాజేందర్, చాట్ల రవి, రమేష్ గంగుల జిపిఆర్ దర్శించుకున్నారు.

# మందుబాబుల అడ్డాగా మారిన అంబీర్ చెరువు

### అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చీకటి పడితే చాలు ఆల్విన్ కాలిని సర్కిల్ పరిధి హైదర్ నగర్ డివిజన్ అంబీర్ చెరువు పరిసర ప్రాంతాలు మందు బాబుల వీరంగానికి కేంద్రంగా మారుతున్నాయి. ప్రజలకు ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని అందించాల్సిన వాకింగ్ ట్రాక్‌ను కొందరు అసాంఘిక బహిరంగ మద్యపానానికి అడ్డాగా మార్చుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌పై రోజూ మహిళలు, వృద్ధులు, పిల్లలు నడక కోసం వస్తున్నప్పటికీ, సాయంత్రం వేళల్లో మద్యం సేవిస్తూ అల్లరిమూకలు సృష్టించడం నిత్యకృత్యంగా మారింది. ప్రశ్నించిన స్థానికులపై ఎదురు దాడులకు దిగుతున్న ఘటనలు చోటుచేసుకోవడం భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.

మద్యం సేవించిన అనంతరం ఖాళీ సీసాలను అక్కడికక్కడే వదిలివేయడంతో వాకింగ్ ట్రాక్ మొత్తం సీసాల పెంకులతో నిండిపోతోంది. ప్రజలు నడవాల్సిన ప్రదేశం ప్రమాదకరంగా మారుతున్నా, సంబంధిత శాఖల నుంచి ఎలాంటి పర్యవేక్షణ, చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని, పోలీస్ పహారా, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ప్రాథమిక చర్యలు తీసుకోకపోవడమే మందుబాబులకు ధైర్యం ఇస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులు స్పందించి మందుబాబుల ఆగడాలకు కళ్లెం వేసి, అంబీర్ చెరువును ప్రజలకు భద్రత కలిగిన ప్రశాంత విహార కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఒక్క క్షణం ఓపికతో జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చు : ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి






హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదా జరుగడానికి ఒక్క నిమిషం ఓపికతో జాగ్రత్తగా ఉంటే ఎంత పెద్ద ప్రమాదం అయిన నివారించవచ్చని ఎల్బీ నగర్ డివిజన్ ట్రాఫిక్ ఏపీపీ నవీన్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం హయత్నగర్ ఆర్టీసీ డిపో 1 లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల, రేటు పెరిగిందని కేవలం డ్రైవర్ల అజాగ్రత్త వలననే అని, అలాగే సెల్ ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, మీతి మీరిన వేగం, ఎదుటి వాహనాలను ఓవర్ టేక్ చేసే క్రమంలో ప్రమాదా జరుగుతాయన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఒక నిమిషం అప్రమత్తంగా ఉంటే ప్రమాదా జరగవని సూచించారు. ఈ కార్యక్రమం ట్రాఫిక్ సీఐ గట్టుమ్మ మాట్లాడ్తు డ్రైవింగ్ సమయం లో సెల్ ఫోన్ వాడడం మానివేస్తే, యూ టర్నింగ్ ల వద్ద మరియు బ్లాక్ స్పాట్ పాయింట్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, మద్యపానం చేసి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్ సహాయ మేనేజర్లు సరస్వతి, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ






నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో జనవరి 3, 4వ తేదీలలో రెండు రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ ఐపీఎల్ కామెంటేటర్ సుధీర్ మహావడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో వివిధ పాఠశాలల నుంచి మొత్తం 10 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయని, విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, జట్టు సమన్వయం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. టోర్నమెంట్ మొత్తం పోటీ వాతావరణంలో సాగి, చివరగా టీమ్ స్పిరిట్, టీమ్ వారియర్స్ మధ్య ఫైనల్ మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా జరిగిందన్నారు. ఈ మ్యాచ్‌లో టీమ్ స్పిరిట్ విజయం సాధించి విజేతలుగా నిలిచిందని, కాగా టీమ్ వారియర్స్ రన్నరప్‌గా నిలిచిందన్నారు. అనంతరం విజేత జట్టుకు రూ.15,000 నగదు బహుమతిని, రన్నరప్ జట్టుకు రూ.5,000 నగదు బహుమతిని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అందజేసింది. ఫైనల్ మ్యాచ్‌కు ప్రసిద్ధ ఐపీఎల్ కామెంటేటర్ సుధీర్ మహావడి ప్రత్యక్ష వ్యాఖ్యానం చేయడం ద్వారా ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. ఆయన చేతుల మీదుగా విజేతలకు, రన్నరప్ జట్లకు నగదు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యక్షులు శ్రీధర్ విజేతలు, రన్నరప్ జట్లకు క్యాప్స్, మెడల్స్ అందజేసి అభినందించారు.

# పోలీసుల అప్రమత్తతతో తప్పిన భారీ నష్టం ఏటీఎం దొంగ అరెస్ట్



మియాపూర్,మేజర్ న్యూస్ : ఏటీఎం దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని సంఘటనా స్థలంలోనే మియాపూర్ పోలీసులు.మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హఫీజ్‌పేట్ ప్రాంతం, మార్తండనగర్‌లో ఉన్నస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం వద్ద 04.01.2026 రాత్రి సమయంలో దొంగతనం జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలంలో చేపట్టిన ప్రాథమిక విచారణలో వి. కాటమయ్య (24) అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడు అనంతపురం జిల్లా, అక్కంపల్లి మండలం, జార్జ్‌పేట్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు చాకచక్యంగా ఏటీఎం వద్ద పెద్ద నష్టం తప్పినట్లు మియాపూర్ ఏసీపీ సీ.హెచ్. వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు.ప్రజల భద్రతే లక్ష్యంగా డయల్100కు వచ్చే ప్రతి సమాచారం పై తక్షణ చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మియాపూర్ పోలీసులు ప్రజలను కోరారు.

# పదవీ విరమణ చేసిన నాబార్డ్ నియమాక పెన్షనర్లకు పెన్షన్ సవరణ చేపట్టాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్:1 నవంబర్ 2017 పదవీ విరమణ చేసిన నాబార్డ్ నియమాక పెన్షనర్లకు పెన్షన్ సవరణ చేయాలని నాబార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాలాది మోహనయ్య, హెచ్.ఆర్. శ్రీవత్స లు డిమాండ్ చేశారు. నాబార్డ్ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ సవరణ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌ని నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలాది మోహనయ్య, హెచ్.ఆర్. శ్రీవత్సలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న 3500 మంది నాబార్డ్ పెన్షనర్ల సమ్యలు పరిష్కరించడంలో కేంద్రం ప్రభుత్వం, నాబార్డ్ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. భారత ప్రభుత్వం ఆమోదం పొందిన కుటుంబ పెన్షన్ సవరణకు అమలు చేయడం, కుటుంబ పెన్షన్పై ఉన్న గరిష్ట పరిమితిని తొలగించాలని, 20 సంవత్సరాల సేవ అనంతరం పూర్తి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి రాందాస్, ఉపాధ్యక్షుడు కే. వెంకటేశ్వర్ రావు, కోశాధికారి రాందాస్, సంయుక్త కార్యదర్శి మురళి మిశ్రా, సభ్యులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి న్యూస్ రీడర్, వ్యాఖ్యాతల ఆత్మీయ సమ్మేళనం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రఖ్యాత ఢిల్లీ తెలుగు న్యూస్ రీడర్ గద్దె దుర్గారావు హైదరాబాద్ ఆకాశవాణిలో రిటైర్ అయిన సందర్భంగా అందించిన విందు కార్యక్రమానికి గత అరవై ఏళ్లుగా ఆకాశవాణిలో పని చేసిన న్యూస్ రీడర్లు, వ్యాఖ్యాతలు రేడియో జాకీలకు హాజరయ్యారు . ఈ పదవీ విరమణ విందులో దుర్గా రావు తన అనుభవాలను రంగరించి వ్రాసినవార్తా ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. , 1999 నుండి 2013 వరకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో న్యూస్ రీడర్గా ,నాటక రచయిత్రిగా, రేడియో జాకిగా పని చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న తెలుగు రచయిత్రి డా . మాధురి ఇంగువ హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా, భారతదేశానికి, మాతృభాషకు పుష్కర కాలంగా దూరంగా ఉంటున్నా, తెలుగు భాషాభిమానం చాటుకుంటూ డా: మాదురి. మాధురి ఇంగువ పలు నవలలు సినీ సాహిత్య విశ్లేషణాత్మక పుస్తకాలు విడుదల చేయడం, పలు విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ తెలుగు సాహితీ సమావేశాలకు వక్తగా హాజరు కావటం, తెలుగు నేలకు గర్వకారణం అని, ఆమె చేసే భాషాసేవ భావితరాలకు ఆదర్శం కావాలని పలువురు పండితులు అభిప్రాయపడ్డారు.

## కలెక్టర్ నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వైద్య బృందం



వనస్థలిపురం, మేజర్ర్ న్యూస్ః రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని జిజిహెచ్ మహేశ్వరం డా. బి. నాగేందర్, వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కృష్ణ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. త్రివేణి, వైస్ ప్రిన్సిపాల్ డా. ఉమాశంకర్, డా. వినోదిని, డా. మురళీధర్, వైద్యులు పావని, సాయికిరణ్, పృద్వీలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప పూజలో బీజేపీ మాజీ కార్పొరేటర్ స్వరూప రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పార్సిగుట్ట అశోక్ నగర్ లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్‌తో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బర్త్ డే శుభాకాంక్షలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ కార్యదర్శి తుల్జా ప్రసాద్ ముదిరాజ్ కు పురు పుట్టినరోజు శుభాకాంక్ష తెలిపారు. కార్యక్రమంలో జింక వెంకటేష్ ముదిరాజ్, బొడిగె కిరణ్ కుమార్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ వార్డు సభ్యు గడ్డమీది దశరథ గౌడ్, జీవన్ రెడ్డి, రాఘువేందర్ యాదవ్, జింక శంకర్ ముదిరాజ్, రఘుపతి, బొడిగె అభినవ్ గౌడ్, జింక నరేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, హరీష్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్ తదితరు పాల్గొన్నారు.

## బోడుప్పల్ డివిజన్‌లో ప్రతి ఇంటికి 20 వేల లీటర్ల ఉచిత మంచినీరు అందించాలి : సాయిని నవీన్ కుమార్



ఉప్పల్, జనవరి 05(సూర్య మేజర్ న్యూస్): బోడుప్పల్ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి 20 వేల లీటర్ల ఉచిత మంచినీటిని అందించాలని భగత్ సింగ్ యువజన మండలి అధ్యక్షులు సాయిని నవీన్ కుమార్ డిమాండ్ చేశారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బోడుప్పల్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసిన నేపథ్యంలో, గతంలో జీహెచ్ఎంసీలో అమలులో ఉన్న అన్ని విధానాలు బోడుప్పల్ డివిజన్‌లోనూ అమలు కావాలని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్‌బీ (జలమండలి) ద్వారా అమలవుతున్న ఉచిత నీటి పథకాన్ని కూడా బోడుప్పల్ డివిజన్‌లో తక్షణమే అమలు చేయాలని కోరుతూ, బోడుప్పల్ జలమండలి మేనేజర్ మమతను సాయిని నవీన్ కుమార్ వినతిపత్రం అందజేశారు.

ప్రజలకు మౌలిక వసతులైన తాగునీటిని సమానంగా అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## గంగా హారతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి కాశిల గంగా హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,సునీత,అనుసూయ,సుధారాణి,రజినీ తదితరులు పాల్గొన్నారు.